క్లుప్తంగా

డ్రాగన్ ఫ్రూట్ సాగును ప్రశంసించిన మంత్రి జగదీశ్ రెడ్డి

జహీరాబాద్: జహీరాబాద్ మండలంలోని రంజోల్ గ్రామంలో రైతు రమేశ్ రెడ్డి కుటుంబం ఎల్ఈడీ లైట్ల సహాయంతో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోటను గురువారం సాయంత్రం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీష్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. రైతు నర్సింహారెడ్డి కుమారుడు రమేష్ రెడ్డి డ్రాగన్ ఫ్రూట్ సాగు చేసే విధానం మంత్రిని ఎంతగానో ఆకట్టుకుంది. అఫ్ సీజన్‌లో ఏల్ఈడీ లైట్లను వినియోగించి, పండ్ల దిగుబడి సాధించడం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. డ్రాగన్ ఫ్రూట్ సాగు, అయ్యే ఖర్చులు, మార్కెటింగ్ విధానం, అధిక దిగుబడులకు తీసుకుంటున్న చర్యలు, వాతావరణ పరిస్థితులు తదితర విషయాలను మంత్రి రైతుతో ముచ్చటించారు. ఈ సందర్భంగా రైతు కృషిని మంత్రి కొనియాడారు.

ఎమ్మెల్యే పరామర్శ

న్యాల్‌కల్(జహీరాబాద్): ఎంపీటీసీ సభ్యురాలు పడకంటి సంగమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు శుక్రవారం మధ్యాహ్నం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకుడు వెంకట్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, టౌన్ అధ్యక్షుడు మహీయొద్దీన్, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్, సయ్యద్ శకీల్, ఎండీ ఖలీల్, బసయ్యస్వామి, ఇసాం పటేల్, ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: కల్హేర్ మండలం మార్డి గ్రామానికి చెందిన 30 కుటుంబాలు శుక్రవారం కాంగ్రెస్‌ని వీడి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఖేడ్ ఆత్మకమిటీ చైర్మన్ రాంసింగ్, జెడ్పీటీసీ నర్సింహారెడ్డి, జలంధర్, సామేల్, శ్రీనివాస్, చెన్నారెడ్డి, జనార్థన్, గంగాధర్ పాల్గొన్నారు.

అలరించిన నృత్యాలు

కల్హేర్(నారాయణఖేడ్): కల్హేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఫేర్‌వెల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను అలరించాయి. ఎస్సై ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.

ఏవీఎన్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

జహీరాబాద్ టౌన్: రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేస్తున్న ఏవీఎన్‌రెడ్డి తరపున తెలంగాణ ప్రాంత ఉపాధ్యా సంఘం(తపస్)నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. తపస్ జిల్లా అధ్యక్షుడు దత్తాత్రి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బస్వరాజ్, నాయకులు నర్సింహారెడ్డి, గోపూఆల్, తుకారాం, శ్రీపాల్, శ్రీరాం, రమేష్, అంజయ్య, కృష్ణయాదవ్, మొగులయ్య, బాల్‌శెట్టి మండలంలోని చిరాగ్‌పల్లి, రంజోల్ తదితర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయులను కలిశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఏవీఎన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ మేరకు ఉపాధ్యాయులతో కలిసి ప్రచార పోస్టర్ విడుదల చేశారు.

డీఎల్‌పీఓ ఆకస్మిక తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ సంజీవ్‌రావు

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని బాన్సువాడ గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను నారాయణఖేడ్ డీఎల్‌పీఓ సంజీవ్‌రావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న రికార్డులు పరిశీలించారు. పారిశుధ్య పనుల నిర్వహణ పట్ల పంచాయతీ సెక్రెటరీ సురేష్ రావుకు వివరాలు అడిగి తెలుసుకొన్నారు. సీసీ రోడ్లు, పల్లె ప్రకృతి వనం, నర్సరీ, స్మశాన వాటిక, డంప్‌యార్డు పరిశీలించారు. కాగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నా సకాలంలో బిల్లులు అందడం లేదని సర్పంచ్ బాలయ్య డీఎల్‌పీఓ దృష్టికి తెచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయనున్నట్లు డీఎల్‌పీఓ పేర్కొన్నారు.

ఆర్థిక సాయం

జిన్నారం(పటాన్‌చెరు): ఊట్ల గ్రామానికి చెందిన బిక్షపతి, యాదమ్మల కుమార్తె వివాహానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం రూ.10వేల ఆర్థిక సాయం ప్రకటించారు. ఇందుకు సంబంధించిన నగదును వైస్ ఎంపీపీ గంగు రమేశ్, రవి, తదితరులు అందజేశారు.



హత్నూర(సంగారెడ్డి): గ్యాస్ ధర పెంపునకు నిరసనగా రాస్తారోకోలో మాట్లాడుతున్న దేవేందర్ రెడ్డి



జహీరాబాద్ టౌన్: నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, బీఆర్ఎస్ నాయకులు



న్యాల్‌కల్(జహీరాబాద్): కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గ్యాస్ ధరలు తగ్గించాలని ధర్నా

పెంచిన వంట గ్యాస్ ధరను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీఎం కేసీఆర్ పిలుపుమేరకు జిల్లాల్లోని ఆయా నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, మహిళలు, బీఆర్ఎస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఖాళీ గ్యాస్ బండతో రోడ్డుపై బైఠాయించి కేంద్రప్రభుత్వానికి వ్యరితరేకంగా నినాదాలు చేశారు. పటాన్‌చెరు పట్టణంలోని జాతీయ రహదారిపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన నిర్వహించారు. దౌల్తాబాద్ తెలంగాణ తల్లి చౌరస్తాలో రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి, కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. జహీరాబాద్ పట్టణంలో ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు నిరసనలో పాల్గొని ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దహనం చేశారు. న్యాల్‌కల్‌లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు నిరసన తెలిపారు. ఝరాసంగంలో బీఆర్ఎస్ నాయకులు గ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జగదీశ్వర్ పాల్గొని కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు.



పటాన్‌చెరు టౌన్: జాతీయ రహదారిపై గ్యాస్ బండ ఎత్తి నిరసన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

సోయాబీన్ పంట పరిశీలన



సోయాబీన్ పంటను పరిశీలిస్తున్న ఏడీఏ భిక్షపతి తదితరులు

జహీరాబాద్ టౌన్: రైతులు సాగుచేసిన సోయాబీన్ పంటను శుక్రవారం వ్యవసాయశాఖ ఏడీఏ భిక్షపతి పరీశించారు. మండలంలోని గోవింద్‌పూర్, మధులై తండా గ్రామంలో రైతులు అంతర పంటగా సాగు చేసిన సోయాచిక్కుడు పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఆయన పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఏఈఓ రమేశ్, ఆత్మ బీటీఎం చరణ్, సర్పంచ్ శంకర్ పవార్ పాల్గొన్నారు.

న్యాయం జరిగే వరకూ పోరాటం చేశాం

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పారిశ్రామికవాడలోని రిలయన్స్ సెల్యూలోస్ పరిశ్రమలో పనిచేసిన కార్మికులకు న్యాయం జరిగే వరకూ రాజీలేని పోరాటం చేశామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాశ్ రావు అన్నారు.

మాణిక్ రెడ్డిని గెలిపించాలి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సాయిలు

కొండాపూర్(సంగారెడ్డి): హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి మాణిక్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జిల్లా కార్యదర్శి సాయిలు కోరారు. శుక్రవారం సంగారెడ్డి మండల పరిధిలోని వివిధ పాఠశాలలు, కళాశాలలు సందర్శించి మాణిక్ రెడ్డి తరపున ప్రచారం నిర్వహించారు. అనంతరం సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ కొనసాగించాలన్నారు. భాషా పండితులు, పీఈటీల పదోన్నతులు కూడా ఇవ్వాలని, అందుకు అడ్డుగా ఉన్న కోర్టు కేసుని వెకెట్ చేయించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్‌లో పనిచేసే ఉపాధ్యాయులకు గత పది సంవత్సరాల నుంచి బదిలీలు చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పి.శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు సింహాచలం, నాయకులు కమలాకర్ రావు, సూర్యనారాయణ శర్మ, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలు, ప్రార్థన మందిరాల అభివృద్ధికి కృషి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): దేవాలయాలు, ప్రార్థన మందిరాల అభివృద్ధికి కృషి చేస్తానని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు భోజ్యాతండాలో శ్రీ భవానీ మాత, శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామ్ నాయక్, పావని, మంజుల, మాజీ ఉపసర్పంచ్ రాజు గౌడ్, ఎంపీటీసీ సభ్యులు సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



పోసానిపేటలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

వట్‌పల్లి(అందోల్): మేడికుందా ప్రాథమికోన్నత, సాయిపేట ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. కలెక్టర్‌గా సంగమేష్, డీఈఓగా సావిత్రి, ఎంఈఓగా వివేక్, హెచ్ఎంగా హితేష్, ఉపాధ్యాయులుగా హర్షవర్ధన్, నమిత, వికాస్, వ్యవహరించారు.

మేడికుందా పాఠశాలలో

కలెక్టర్‌గా నిహారిక, డీఈఓగా అరవింద్, ఎంఈఓగా అంజలి, హెచ్ఎంగా ఐశ్వర్య, హారిక, కావేరి, జెస్సికా, వసంత, శివాని, శ్రావణి, చంటి ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు సిద్ధేశ్వర్, లక్ష్మణ్, ఉపాధ్యాయులు శిల్ప, గణేష్, పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): పోసానిపేటలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. హెచ్ఎంగా జి.సంకీర్తన, డీఈఓగా వి.నవీన్, ఉపాధ్యాయులుగా ఎస్.శ్రీచరణ్, రూపశ్రీ, జెస్సిక, వైష్ణవి, జి.మణికార్తిక్, నాయబ్ హుస్సేన్, మనోజ్, వి.సంతోష, శ్రీజశ్రీలు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్ఎం అనసూయ, ఉపాధ్యాయులు నవీన్‌కుమార్, సునీతలు అభినందించారు.

కల్హేర్(నారాయణఖేడ్): కల్హేర్ జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం, ఫేర్వెల్‌డే ఘనంగా జరుపుకున్నారు. హెచ్ఎంగా ఆర్.పరమేష్, ఎంఈఓగా ఓంకార్, డీఈఓగా కౌసల్య, కలెక్టర్‌గా పరశురాం వ్యవహరించారు. విద్యార్థులు నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లచ్చవ్వ, ఎంపీటీసీ సంగప్ప, హెచ్ఎం మన్మథకిశోర్, టీచర్లు మోహన్, రాజయ్య, మశ్చేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

కొండాపూర్(సంగారెడ్డి): పుల్కల్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శశాంక్ కోరారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లో ఏఓ మహిపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శశాంక్ మాట్లాడుతూ పుల్కల్ మోడల్ స్కూల్‌లో వసతిగృహాన్ని ఇంకెప్పుడు ప్రారంభిస్తారని ప్రశ్నించారు. నీటి శుద్ధి పరికరం ఉన్నా వినియోగంలోకి తీసుకురాకపోవడంతో తుప్పు పట్టిందన్నారు. పలు విషయాల్లో ప్రిన్సిపాల్ విద్యార్థులను భయపెడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పుల్కల్ నగర కార్యదర్శి వెంకట్ రెడ్డి, సంగారెడ్డి నగర కార్యదర్శి శ్రీకాంత్, శివసాయి, దినేష్, తానాజీ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): అభివృద్ధి, సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సిర్గాపూర్ మండలం వాసర్‌లో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చెందిన వడ్ల వెంకట్‌కు రూ.5 లక్షల రైతు బీమా సాయం అందజేశారు. విట్టయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, నాయకులు పుండ్లిక్, దేవేందర్, పవన్, ఏసప్ప పాల్గొన్నారు.

రోడ్డు పక్కన కట్టడాల తొలగింపు

కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్ మండల కేంద్రంలో రోడ్డు పక్క ఏర్పాటు చేసిన షెడ్లు, కట్టడాలను ఆర్అండ్‌బీ అధికారులు శుక్రవారం తొలగించారు. నారాయణఖేడ్ నుంచి సిర్గాపూర్ వరకూ డబుల్ రోడ్డు విస్తారణ పనుల్లో భాగంగా ఆర్అండ్‌బీ డీఈఈ రాము, అధికారులు జేసీబీలతో షెడ్లు, కట్టడాలను తొలగించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. టీపీసీసీ సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి అక్కడికి చేరుకుని తొలగించకుండా అడ్డుకునేందుకు యత్నించారు. పోలీసులు అతన్ని అరెస్టు చేసి కల్హేర్ పోలీస్టేషన్‌కు తరలించారు. సీఐలు రాజశేఖర్, రామకృష్ణారెడ్డి, ఎస్ఐలు వెంకట్‌రెడ్డి, నారాయణ, ప్రశాంత్‌కుమార్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సోషల్ ఆడిట్

రాయికోడ్(అందోల్): మండలంలోని ఆయా గ్రామల్లో జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సోషల్ ఆడిట్ కొనసాగుతోందని ఎంపీడీఓ వెంకటేశం తెలిపారు. ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకూ గ్రామాల్లో పనుల వివరాలతో కూడిన గ్రామ సభలు నిర్వహిస్తారన్నారు.

తెగుళ్ల నివారణకు మెలకువలు పాటించాలి

వ్యవసాయ శాఖ ఏడీఏ సురేశ్



వరిపంటను పరిశీలిస్తున్న అధికారులు, రైతులు

జిన్నారం(పటాన్‌చెరు): వరి సాగులో తెగుళ్ల నివారణకు రైతులు తగిన మెలకువలు పాటించాలని వ్యవసాయశాఖ ఏడీఏ సురేశ్ తెలిపారు. గుమ్మడిదల గ్రామంలోని రైతువేదికలో యాసంగి పంటల సాగు, మెలకువలపై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. రైతులు సాగు చేస్తున్న వరి పంటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రైతులు యాసంగి పంటలపై అవగాహన కల్గి ఉండాలన్నారు. ఏఓ శ్రీనివాస్ రావు, ఏఈఓ అస్మిత పాల్గొన్నారు.

సంగారెడ్డి టౌన్: పంటల సాగులో కాండం తొలుచు పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి మండలంలోని కలబ్ గూర్ రైతు వేదికలో రైతులకు కూరగాయల సాగు, ఆకు కూరలు సాగు వాటి గురించి వివరించాడు. అనంతరం వ్యవసాయ శాఖ కేలండర్ ఆవిష్కరించారు. ఏఈఓ శ్రవణ్ కుమార్, పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): మన్‌సాన్‌పల్లి గ్రామంలోని రైతు రవీందర్ రెడ్డి పొలాన్ని జోగిపేట సహాయ వ్యవసాయ సంచాలకులు అరుణ పరిశీలించారు. అగ్గి తెగులు, కాండం తొలుచు పురుగును గుర్తించి నివారణ చర్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి అనిత, రైతులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి చేప పిల్లల పంపిణీ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్నారని, నియోజకవర్గంలోని మత్స్యకారుల అభ్యున్నతికి సహకరిస్తానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని తిమ్మక్క చెరువు కట్టపైన జీవీఆర్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో రూ.20లక్షల నిధులచే నిర్మించిన దుకాణాల సముదాయం, సామాజిక భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ రాష్ట్రంలో నీలి విప్లవం సృష్టించారన్నారు. కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అఫ్జల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మహిళా సాధికారత

పటాన్‌చెరు: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మహిళా సాధికారత సాధ్యమైందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పటాన్‌చెరు నియోజకవర్గంలో మహిళలకు క్రీడా పోటీలను ఎమ్మెల్యే లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి పథకాలను రూపొందించారన్నారు.

పటాన్‌చెరు: భారతదేశానికి దశ దిశ నిర్దేశించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కొనియాడారు. ఇస్నాపూర్ గ్రామ కూడలిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహనీయుల జీవిత చరిత్రలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకం కావాలన్న సమున్నత లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్న అంబేడ్కర్ అభిప్రాయానికి అనుగుణంగా కేసీఆర్ తెలంగాణ ఉద్యమం ప్రారంభించారని గుర్తు చేశారు.

సంక్షిప్త వార్తలు

◆ **గిరిజనుల అభివృద్ధికి కృషి**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గిరిజనుల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కొల్లూరు భోజ్యా తండాలో నూతనంగా నిర్మించిన సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్, భవానీ మాత దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు లచ్చిరాం నాయక్, రామ్ నాయక్, బాలాజీ, సీఐ సంజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నరసింహా పాల్గొన్నారు.

◆ **క్రీడలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి**

ఝరాసంగం(జహీరాబాద్): క్రీడలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు కిజర్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని కక్కర్ వాడ గ్రామంలో కిజార్ యఫీ విలేజ్ లెవెల్ టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను బ్యాటింగ్ చేసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, భాస్కర్, కిషన్, నిర్వాహకులు సునీల్, శశికాంత్, పాల్గొన్నారు.

◆ **రికార్డులు సక్రమంగా ఉండాలి**

ఝరాసంగం(జహీరాబాద్): మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించిన అన్ని రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని జిల్లా పరిషత్ సీఈఓ సిహెచ్ ఎల్లయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఝరాసంగం మండల ప్రజాపరిషత్తు కార్యాలయానికి సంబంధించిన పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఆయనతో పాటు జిల్లా పరిషత్తు కార్యాలయ సూపరిండెంట్ నరసింహారెడ్డి, ఎంపీడీవో సుజాత, అధికారులు మారుతి విఠోబా, విజ్ఞాన్, శ్రీనివాస్, జనార్దన్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

◆ **వైఎస్సార్ టీపీ బలోపేతానికి కృషి**

మనూరు(నారాయణఖేడ్): జిల్లాలో వైఎస్సార్ టీపీ బలోపేతానికి కృషి చేస్తామని సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బాపు మల్‌శెట్టి పేర్కొన్నారు. శుక్రవారం నాగల్‌గిద్ద మండలంలోని గోందేగాం గ్రామంలో పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు వైఎస్సార్ టీపీలో చేరారు. ఈ సందర్భంగా వారిని మల్‌శెట్టి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవింద్‌యాదవ్, శిరోమణి, మానిక్, మాజీ సర్పంచ్ శకంరప్ప తదితరులు పాల్గొన్నారు.

◆ **వైఎస్సార్ టీపీ సమన్వయకర్తల నియామకం**

నారాయణఖేడ్: సంగారెడ్డి జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ సమన్వయకర్తలను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గానికి బాపు మల్‌శెట్టి, సంగారెడ్డికి సాయినాథ్‌రెడ్డి, పటాన్‌చెరుకు ఆర్.చంద్రశేఖర్, అందోల్‌కు బి.సంజీవరావు నియమితులయ్యారు.

◆ **రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి**

నారాయణఖేడ్: ఖేడ్ నియోజకవర్గంలోని తండాలకు మంజూరు చేసిన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రకాష్ రాథోడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం పలు తండాలను సందర్శించి లంబాడీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవకర్గంలోని 39 తండాలకు రోడ్ల కోసం రూ.45కోట్లు మంజూరయ్యాయని ప్రకటించి నాలుగు నెలలవుతున్నా ఒక్క రోడ్డుకు కూడా పనులు ప్రారంభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనవెంట సంఘం జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్, జైపాల్, రాజు, నందు పాల్గొన్నారు.

◆ **కస్తూర్బా బాలికల విద్యాలయం పరిశీలన**

కంగ్టి(నారాయణఖేడ్): కంగ్టిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం ఎంఈఓ శంకర్ ఆకస్మికంగా పరిశీలించారు. విద్యాలయంలో నిర్వహిస్తున్న రికార్డులు పరిశీలించిన అనంతరం పదోతరగతి పరీక్షల పట్ల సంసిద్ధంగా ఉండాలని సూచించారు.

◆ **ఆలుగడ్డ రైతులను ఆదుకోవాలి**

జహీరాబాద్ టౌన్: ఆలుగడ్డ రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని, ప్రభుత్వం వారిని ఆదుకోవాలని టీపీసీసీ నాయకులు నరోత్తం డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన అనేగుంట ప్రాంతంలోని ఆలు పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోనే జహీరాబాద్ ప్రాంతంలో రైతులు వందల ఎకరాల్లో ఆలుగడ్డను పండిస్తుంటారన్నారు. పంట సాగు వ్యయం విపరీతంగా పెరిగినా గిట్టుబాటు ధర పెరగడంలేదన్నారు. ప్రభుత్వం స్పందించి పెట్టుబడి ఖర్చులో సబ్సిడీ ఇచ్చి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

◆ **ప్రారంభమైన దత్తగిరి మహరాజ్ పాదయాత్ర**

మనూరు(నారాయణఖేడ్): బెల్లాపూర్‌లోని దత్తగిరి ఆశ్రమం నుంచి బర్దిపూర్ వరకూ పాదయాత్ర పల్లకి సేవ శుక్రవారం ప్రాంరభమైంది. ఈ కార్యక్రమాన్ని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి అవదూత్‌గిరి మహరాజ్ ప్రారంభించారు. స్థానిక ఆశ్రమంలో ప్రత్యేక భజనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక రథంపై పల్లకిసేవతో భక్తులు పాదయాత్రగా బయలు దేరారు.

◆ **మహిళా దినోత్సవాన్ని విజయంతం చేయాలి**

జహీరాబాద్ టౌన్: ఈ నెల 9న గ్రామిక విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఐద్వా నాయకురాలు డాక్టర్ విజయలక్ష్మి కోరారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో శ్వేత, లలిత, అనురాధ, చంద్రకళ, శాంతమ్మ, పులమ్మ, షహీన్ బేగంలు పాల్గొన్నారు.

◆ **ముగిసిన గంధాల ఉత్సవాలు**

నారాయణఖేడ్: జుజాల్‌పూర్‌లో సయ్యద్ గట్టు మౌలాలీ గంధాల ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. జల్సా, అలయ్, అన్నదానం నిర్వహించారు. ఖేడ్‌ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు నవాబ్, బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్ చౌహాన్, మండల బీఆర్ఎస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు గౌస్‌చిస్తి, నాయకులు ఎం.డి రియాజ్, ఇంతియాజ్, నబీసాబ్, సిరాజ్, ప్రార్థనలు నిర్వహించారు.

◆ **మహా ధర్నాను విజయవంతం చేయాలి**

జిన్నారం(పటాన్‌చెరు): కార్మికులకు కనీస వేతనాలు అందించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న హైదరాబాద్‌లోని లేబర్ కమిషనర్ కార్యాలయం ఎదుట చేపట్టనున్న ధర్నా విజయవంతం చేయటంలో కార్మికులు భాగస్వాములు కావాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చంద్రశేఖర్, వేణుగోపాల్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

◆ **కంటి వెలుగుతో పేదలకు మేలు**

కల్హేర్(నారాయణఖేడ్): కంటి వెలుగుతో పేద ప్రజలకు మేలు జరుగుతుందని జెడ్పీటీసీ నర్సింహారెడ్డి తెలిపారు. గురువారం బల్కంచెల్క తండాలో కంటి వెలుగును ప్రారంభించారు.

◆ **కాంగ్రెస్‌తోనే పేదల అభ్యున్నతి**

నారాయణఖేడ్: పేదల శ్రేయస్సు కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్ తెలిపారు. నారాయణఖేడ్ మండలం కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం హాత్‌సే హాత్‌జోడో యాత్రలో భాగంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. యువజన కాంగ్రెస్ నాయకులు సాగర్ షెట్కార్, తాహెర్, నెహ్రూనాయక్, బస్వరాజ్ పాల్గొన్నారు.

◆ **నిత్య అన్నదానం**

సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేట పట్టణంలో హెలెన్ వికలాంగుల సేవా సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులు, వృద్ధులకు నిత్య అన్నదానం నిర్వహించడం అభినందనీయమని బీఆర్ఎస్ నియోజకర్గ నాయకుడు ఆత్మకూర్ నాగేశ్, కౌన్సిలర్ పులిమామిడి రాజు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని వికారాబాద్ రోడ్డులో వికలాంగులు, వృద్ధులకు హెలెన్ వికలాంగుల సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్య అన్నదానం ప్రారంభించారు. సంస్థ అధ్యక్షుడు సంగమేశ్వర్, బొబిల్‌గ్రామ సర్పంచ్ గోపాల్ పాల్గొన్నారు.

◆ **స్వయంపాలన దినోత్సవం**

కంగ్టి(నారాయణఖేడ్): కంగ్టిలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంఈఓ శంకర్, ప్రధానోపాధ్యాయులు గురునాథ్ అభినందించారు.